విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 08, మార్చి 2025

వైద్యుల్లేక ఇబ్బంది పడుతున్న పేదలు

- ఇన్చార్జి వైద్యులతోనే కాలయాపన
- పేద ప్రజలపై అధికారులకు ఎందుకంత వివక్షత
- ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థితిగతులు మారవా..
- ప్రజా నాయకులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటో

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని టైలర్స్ కాలనీ, పాతకోట, అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యుల నియమించాలని పేద, మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ దాదాపు 18 నెలల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేక ప్రజలకు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే వైద్యుడు ఉంటేనే ఆరోగ్య సమస్యలపై ఆరోగ్య కేంద్రాలకు విచ్చేసిన రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తారు. కానీ ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెడ్ నర్స్ లే వైద్యులుగా విధులు నిర్వహిస్తూ వచ్చిన రోగులకు వారి సమస్యలు తెలుసుకుని మందులు పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేకుంటే రక్త పరీక్ష చేసేవారు రక్త పరీక్ష ఎలా చేస్తారని పలువురు ప్రజలు వాపోతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేకపోతే ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పేద, మధ్య తరగతి ప్రజలు దగ్గు, జలుబు, జ్వరం తదితర ఆరోగ్య సమస్యలపై ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే టోకన్, రక్త పరీక్షలకు, మందులకు దాదాపు 1000/- రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రస్తుతం పేద, మధ్య తరగతి ప్రజలు జీవనం కొనసాగించాలంటే నిత్యవసర సరుకులు, కరెంట్ బిల్లులు, పెట్రోల్ ధరలు అధికంగా ఉండడంతో చాలా కష్టతరమవుతుందన్నారు. అంతేకాకుండా పనులు లేక పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేకపోవడంతో సరైన వైద్యం అందక ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి అప్పుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పట్టణంలోని టైలర్స్ కాలనీ, పాతకోట, అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నియమించి పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం రద్దు చేయాలి

విశాలాంధ్ర - నార్పల : మేజర్ పంచాయతీ సర్పంచ్ సుప్రియ తీర్మానం లేకుండా జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాన్ని రద్దు చేయాలని శుక్రవారం ఎంపీడీవో గంగావతి సిపిఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. సిపిఐ మండల గంగాధర్ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతు మేజర్ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంలో కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్ల ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం జరిగిందన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన దళిత సర్పంచ్ మన్నీల సుప్రియ ఎలాంటి గౌరవం లేకుండా కించపరుస్తూ ఆమె సంతకం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నార్పల ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంపైన తక్షణమే విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుని సక్రమంగా నిబంధనలకు లోబడి ఫీల్డ్ అసిస్టెంట్‌ని నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సూరి ,సుధాకర్,పెద్దక్క,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కాలువకు నిధులు కేటాయించాలి

సలకం చెరువు చెరువులో నీటీ నిల్వచేయాలి
సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని సలకంచెరువు గ్రామంలో సిపిఐ నూతన శాఖ గ్రామ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 30 సంవత్సరాలుగా సలకం చెరువు చెరువులో నీరు లేక చెరువు లోతట్టు ప్రాంతం కంపచెట్లతో నిండిపోయిందని, మరోపక్క ఆయకట్టు ప్రాంతం దాదాపు 500ఎకరాలపైగా కంపచెట్లతో నిండిపోయి బీడు భూములు వెలవెలబోతున్నాయని,ఈ చెరువుకు తరిమెల బైపాస్ కాలువ నుండి చివరి అయకట్టు సలకంచెరువువరకు బైపాస్ కాలువకు గతంలో నిధులు కేటాయించినా కొంత మందిమాజీ ప్రజాప్రతినిధుల అలసత్వంతో నిధులు వెచ్చించక దుర్వినియోగం అయ్యాయని, ఇప్పటికైన నిధులు వెచ్చించి కాలువ ఆధునీకరణ పనులు చేస్తే సలకం చెరువు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ భూగర్భ జలాలు పెరిగి త్రాగునీరు సాగునీరుకు పుష్కలంగా ఉంటాయన్నారు. సీపీఐ నూతన గ్రామ శాఖా కార్యదర్శిగా కోనప్ప, శాఖాసహయ కార్యదర్శి, కుళ్ళాయప్ప, 11మంది గ్రామకమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు. ఈకార్యక్రమములో రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు, మధుయాదవ్, చేనేతమధు, రైతుసంఘం మండల కార్యదర్శి బయన్న, రంగయ్య, లక్ష్మి, కుళ్ళా యమ్మ, రాజేశ్వరీ, లక్ష్మిదేవి తదితరులుపాల్గొన్నారు.

శింగనమల సమస్యలను మంత్రికి విన్నవిస్తున్న ఎమ్మెల్యే శ్రావణి

విశాలాంధ్ర - శింగనమల : శింగనమలలో నెలకొన్న పలు సమస్యలను ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను విన్నవించారు. నియోజకవర్గ పరిధిలోని శింగనమల మరవకొమ్మ రోడ్డును జాతీయ రహదారితో కలిపే విషయమై మంత్రితో చర్చించారు. మరువకొమ్మ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో శింగనమల శ్రీరంగ రాయల చెరువు మరవపారి వరదలు ఎక్కువగా వచ్చి, చెరువు నీరు ఉధృతంగా ప్రవహించి, మరవకొమ్మ రోడ్డు మీద రాకపోకలు నెలల తరబడి నిలిచిపోయాయని తెలిపారు. అందువల్లఅనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో మరవకొమ్మ రోడ్డు మీద ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి జనార్దన్ రెడ్డి సమస్యలుపై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు కూలీలకు చెల్లించండి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : సీపీఐ గ్రామ నూతన కమిటీ మహాసభల సందర్భంగా పెద్దవడూగూరు మండలములోనిఅప్పెచెర్ల నూతనగ్రామ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా శుక్రవారం సిపిఐ మండలకార్యదర్శివెంకటరాముడు యాదవ్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు కూలీలకు వెంటనే అందించాలని ,ఉపాదిహామీ పథకం పేదలకు వరప్రసాధిని ఉపాదిహామీ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా నివారించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది కానీ కూలి గిట్టుబాటుకావడము లేదు పనిచేసిన కూడా నెలల తరబడి కూలీలకు బిల్లు నగదు మొత్తం అందడం లేదని ఒకపక్క ఎండలు విపరీతంగా మండిపోతున్నాయి. కానీ కూలీలకు ఉండడానికి నీడకోసము టెంట్ల సౌకర్యం గాని నీటి సౌకర్యం గాని మజ్జిగ సౌకర్యం గాని కల్పించడం లేదన్నారు.మెడికల్ కిట్లు గాని పనిముట్లైన గడ్డపారలు, గడార్లు, తదితర పనిముట్లు కూడా అందించడం లేదని, కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాదీహామీ పథకం నిధులు తగ్గించుకుంటూ పోయి ఉపాధి పథకాన్ని నిర్వీర్యము చేయదానికి పూనుకుంటుంది ఇది సరైన పద్ధతి కాదని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. అందుకోసం ఉపాధి కూలీ 700 రూపాయలు పని దినాలు 200 రోజులు పెంచాలని ఏ గ్రామ పరిధిలో ఆగ్రామంలోనే ఉపాధి పనులు కల్పించి వారిని ఆదుకోవాలని సిపిఐ పెద్దవడుగూరు మండల సమితిద్వారా డిమాండ్ చేశారు. నూతన కమిటి ఎన్నిక శాఖా కార్య దర్శి బీ.నారాయణస్వామి, సహయ కార్యదర్శి, పెద్దన్న,అల్లావలి 7మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ, సీపీఐ మండల సహయ కార్యదర్శి, పోలారంగస్వామి, అల్లాబకాష్,శరత్ ,వెంకటన్న, తిరుపతినాయుడు,పెద్దన్న,లాలుబాషా,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన పాత్రికేయుడిని పరామర్శ

విశాలాంధ్ర - యాడికి : మండలానికి సాక్షి విలేఖ రిగా విధులు నిర్వహి స్తున్న శ్రీనివాసులు గౌడ్ గత రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనంలో ప్రమాదానికి గురైన విషయం విధితమే. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్న సమాచారం తెలుసుకొని శుక్రవారం యాడికి వైకాపా మండల కన్వీనర్ సంజీవ రాయుడు శ్రీనివాసులు ఆరోగ్యం పరిస్థితులను విచారించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసము ఆత్మస్థైర్యము కోల్పోవద్దని, మీకు మేము వైకాపా శ్రేణులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రాయల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి శ్రీనివాసులు వైద్య ఖర్చులకోసం తోటి పాత్రికేయులకు పదివేల రూపాయల చెక్ ఆర్థిక సహాయంగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయుడు బలయ్య శ్రేష్ఠి, ఉపాధ్యాయులు నవీన్, చంద్రశేఖర్ రవికుమార్ ,విశ్వనాథ్, పాత్రికేయులు సారెడ్డి రామచంద్రారెడ్డి, మహమ్మద్ ఫరూక్, మూలింటి శివప్రసాద్ పాల్గొన్నారు.

జీవిత అనుభవాలే.. గొప్ప పుస్తకాలు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జీవితా అనుభవాలే గొప్ప పుస్తకాల్లోనే అన్నమయ్య జిల్లా ఎస్పీవీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాలలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదవడంతో పాటు వినడం నేర్చుకుంటేనే కొత్త అధ్యాయాలను మొదలు పెట్టవచ్చు విద్యార్థులకు సూచించారు. మహిళలు హక్కుల సాధన, పారిశ్రామిక రంగంలో ఎదురవుతున్న సవాలను దీటుగా ఎదుర్కొంటూ అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూ దేశ ఆర్థిక, సామాజిక, సేవ రూపంలో మహిళల సేవలను అందిస్తున్నారు. అమ్మలు ఇచ్చే స్ఫూర్తి దేశంలో యువత ధైర్యం, సాహసం, మానసిక ధైర్యాన్ని ఇచ్చి దేశ అభ్యున్నతకు తోడ్పాటు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కొండనాయుడు, ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకనాథ్, ప్రిన్సిపల్ డా. యువరాజు , మహిళా సాధికారత కోఆర్డినేటర్ డా.షణ్ముఖ ప్రియా, రామ్మూర్తి, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కనేకల్ : కనేకల్ గ్రామంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు కనేకల్ లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం రోజున ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉచిత కంటీ వైద్య శిబిరానికి కనేకల్ మండలంలోని చుట్టుపక్కల ఉన్న ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. సుమారు 120 మందికి కంటి పరీక్షలు చేయగా వారిలో 60 మంది కి మాత్రమే కంటి ఆపరేషన్ చేయాల్సి ఉండగా వారందరినీ బస్సులో బెంగళూరులోని శంకర్ నేత్ర హాస్పిటల్ నందు వారందరికీ కంటి ఆపరేషన్ చేసిన తర్వాత అక్కడ నుండి అందరిని తిరిగి మళ్ళీ కనేకల్ గ్రామం నందు చేరుస్తామని లయన్ క్లబ్ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితిలో ప్రాణదాతలుగా నిలుద్దాం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : రోడ్డు ప్రమాదాలు, విపత్కర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుద్దామని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య మమత ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి రక్త నిధి కేంద్రం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం చేపట్టగా విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రాక్రీట్ అవినీతిని తేల్చండి

తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై విచారణ త్వరితగతిన పూర్తి చేయండి
అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు : గత ప్రభుత్వ హయాంలో పేదలకు 50వేల ఇళ్ల నిర్మాణమంటూ వారి కలల్ని చిదిమేసిన రాక్రీట్ సంస్థ అవినీతిని తేల్చి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై వేసిన విజిలెన్స్ ఎంక్వైరీని త్వరితగతిన పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. ఈసందర్భంగా శుక్రవారం ఆమె ఈవిషయంపై అసెంబ్లీలో ప్రస్తావించారు. నేను తోపును అని చెప్పుకొనే రాప్తాడు మాజీ ఎమ్మెల్యే రాక్రీట్ సంస్థ ద్వారా 50వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఇసుక, సిమెంట్, ఐరన్ ఇతర వాటిల్లో రూ.వందల కోట్లు దోపిడీ చేశారన్నారు. ఈ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు వైయస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లో చేపట్టిన గృహ నిర్మాణ పనుల్లో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. వేల సంఖ్యలో ఇళ్లు నిర్మించామని గొప్పలు చెబుతున్న ఈ తోపు సంస్థ వందల సంఖ్యలో మాత్రమే నిర్మించిందన్నారు. ఈ సంస్థ అవినీతిని గమనించి వారు నిర్మిస్తున్న 13వేల ఇళ్లను గత ప్రభుత్వంలోనే రద్దు చేశారన్నారు. ఒక్కో ఇల్లు పునాది స్థాయి వరకు నిర్మించాక మొదటి విడతగా రూ.60 వేలు చెల్లించాలనే విషయాన్ని పక్కనపెట్టి ఆయా జిల్లాల్లో ఈ సంస్థకు మాత్రం ఇళ్లు పూర్తయినట్టు అధికారులు కాగితాల్లో చూపించి రూ.కోట్లలో బిల్లులు చెల్లించారన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేయడంతో పాటు ఒకే పేరుతో పదుల సంఖ్యలో ఇళ్లు తీసుకున్నారన్నారు. దీనిపై సీఎం చంద్రబాబుతో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఆధారాలతో ఫిర్యాదులు చేస్తే విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం ఆదేశించిందన్నారు. గతంలో ప్రకాష్ రెడ్డి అక్రమాల మీద హౌసింగ్ అధికారులు సిద్ధం చేసిన ఒక నివేదిక బయటకు రాకుండా తొక్కి పెట్టిన ఆ నివేదికను కూడా తీసుకుంటే రాక్రీట్ అక్రమాలు పూర్తి స్థాయిలో బయటకొస్తాయన్నారు. ఇళ్ళు నిర్మించడానికి వేరే రాష్ట్రం నుంచి వచ్చిన సబ్ కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా కార్మికులను బంధించిన గొప్ప చరిత్ర ఆయనకే దక్కుతుందన్నారు. లబ్ధిదారులకు ఇళ్లు దక్కాయా లేదా అని కూడా పరిశీలించి ఈ అవినీతి అక్రమాల వల్ల ఆరేళ్లుగా సొంతింటి కళను నెరవేర్చుకోలేని పేదలకు న్యాయం చేయాలని గృహ నిర్మాణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రైతులుకు న్యాయం చేయండి



విశాలాంధ్ర - కూడేరు : కూడేరు గ్రామ పొలం సర్వే నెబర్ 535లో సాగు సేసుకుంటున్న రైతులు కురుగుంట లక్ష్మీదేవి,గానుగచిన్నపెద్దన్న,కురుబ.అలివేళమ్మలుదాదాపు 50 సంవత్సరంలు నుండి 535 సర్వేనెంబర్ భూమిలో సాగు చేసుకునేవారు వీరి తాతలకాలం నుండి తదనంతరం. తండ్రి గారి నుంచి మరల వారి పిల్లలమైన మేం సాగు చేసుకుంటూ బోర్ల వేసుకొని ఆపొలంలోమామిడి, వేరుశనగ,కర్బుజ, టమోటా తదితర పంటలు సాగుచేసుకుంటున్నామన్నారు, ఆభూమి నందు ప్రభుత్వం తరఫున ఆహుడా వారు వెంచర్ వేయాలంటూ అభూమిని ఖాళీ చేసి వెళ్లాలంటూ పేదరైతు లైన మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని శుక్రవారం ఇంచార్జ్ మండల తాసిల్దార్ మహబూబ్ బాషా కు అర్జీ సమర్పించారు. ఈసందర్భంగా వారు తాసిల్దార్‌తో మాట్లాడుతూ మాకు మా భూమిని ఆహుడా వారికి ఇచ్చినట్లయితే నిరుపేద రైతులమైన మేము మాకు ఆహుడా వెంచర్ నందు మాభూమిలోనే మాకుటుంబ సభ్యులకు ప్లాట్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మాకు వేరే చోట అయిన సాగుభూమి ఏర్పాటు చేయాలని మా నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్, వెంకటేష్, బట్టి సంగప్ప, పూజారి.సుబ్బరాయుడు, నాగశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా 'అడ్డపల్లకి' గ్రామోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని గవిమఠం శ్రీస్థిత చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం "అడ్డపల్లకి-గ్రామోత్సవం" వైభవంగా జరిగింది. పట్టణంలోని వెలిగొండ రహదారిలో ఉన్న విడిది మఠంలో పీఠాధిపతికి గవిమఠం సహాయ కమిషనర్ రాణి అర్చకులు ప్రత్యేక పాదపూజ నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి శ్రీచెన్నబసవ రాజేంద్ర స్వాముల వారిని పల్లకిలో కూర్చోబెట్టి పురవీధుల గుండా మేళా తాలాలు, సంప్రదాయ నృత్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల తాళాల నృత్యం, వీరభద్ర వేషదారి నాట్యం పలువురిని ఆకట్టుకుంది..డప్పు వాయిస్తూ కళాకారులు చేసిన నృత్యాలు చూపరులను కట్టిపడేసాయి. ఈ ఉత్సవంలో గవిమఠం గజలక్ష్మి (ఏనుగు) ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గవిమఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతి కల్యాణి స్వామి, మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంఘం నాయకులు మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపి, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - యాడికి : స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా హాజరైన ఈఓ పి ఆర్డి శశికళ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో అగ్రగామిగా రాణిస్తున్నారని తెలిపారు. భేటీ బచావో -బేటీ పడావో పై అవగాహన కల్పించారు. బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె తెలిపారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈవోపిఆర్డీ శశికళను స్టార్ ప్యారడైజ్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగ,ఇలాహి, ఉపాధ్యాయినిలు తహరున్, జ్ఞానేశ్వరీ సుమాంజలి,కృష్ణవేణి, అమరావతి, కుమారి,రూప, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-గుత్తి : గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తల్లి కీ. శే. శారదమ్మ గుమ్మనూరు నారాయణస్వామి భార్య కీ. శే. శ్రీమతి త్రివేణి జ్ఞాపకార్థం శుక్రవారం గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక ఆహారం అందజేశారు.గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం ను అందించిన దాత గుత్తి మండలం, తురకపల్లి గ్రామానికి చెందిన నగదాని పరమేశ్వర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు ప్రతి శుక్రవారం పౌష్టికాహారం అందించడం చాలా మంచి కార్యక్రమంఅని కొనియాడరు .ఈ కార్యక్రమానికి ప్రతి శుక్రవారం సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ద్వామా పీడీ సలీమ్ బాషా శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. కూలీలు చేస్తున్న ఫారం పాండ్ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి నిర్దేశించిన పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫారం పాండ్ల పనులే చేయాలన్నారు. ఇప్పుడు ఫారం పాండ్ల పనులు చేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉండటంతో పాటు భూమీలోకి నీరు ఇంకే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా అక్కడే ఉన్న రైతుకు ఫారం పాండ్ వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఉపాధి కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

12న 'ఫీజు పోరు'

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఉన్నత విద్యను అభ్యసించే పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం కక్షకట్టిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు ఆయన తెలిరు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అనంత మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతోందన్నారు. చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నా కాళ్లు మాత్రం గడపదాటని విధంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. ఉద్యోగాల కల్పన లేదని, యువతకు రూ. 3వేల నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూడా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. సుమారు రూ.3200 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, ఈ విషయాన్ని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ప్రభుత్వంలో చలనం రావడం లేదన్నారు. అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ర్యాలీగా కలెక్టరేకట్‌కు వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. అదే రోజు వైసీపీ ఆవిర్భావ దినోత్సవం కూడా జెడ్పీ కార్యాలయం వద్ద నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తలు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఫీజుపోరుకు సమాయత్తం చేయాలని అనంత వెంకటరామిరెడ్డి కోరారు.

గోవిందవాడ విద్యార్థులు ఉత్తీర్ణత

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షల్లో మండలంలోని గోవిందవాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఉపాధ్యాయులు సుధీర్, సుధాకర్ తెలిపారు. నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో హైస్కూల్‌కు చెందిన హనుమేష్, కీర్తి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పేదరికం ఉన్నత చదువుకో ఆటంకం కాకూడదని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఎనిమిదో తరగతిలో డ్రాపౌట్స్ నివారించేందుకు ఎన్ఎంఎంఎస్‌తో ప్రోత్సహిస్తుందని వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12 వేలు చొప్పున మొత్తం రూ. 48 వేలు ఉపకార వేతనం రూపంలో చెల్లిస్తుందని చెప్పారు. 2025-26సంవత్సర పరీక్షల్లో హనుమేష్, కీర్తి ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. దీంతో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

నీస్థాయి తగ్గ మాటలు మాట్లాడు

విశాలాంధ్ర-గుంతకల్: నీ స్థాయి ఏదో తెలుసుకుని మాట్లాడాలని జనసేన పార్టీ నియోజకవర్గం బాధ్యుడు నీ వైఎస్ఆర్సిపి హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, కౌన్సిలర్ లింగన్న, గుంతకల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు సాయి పోగు వీరేష్, అబ్దుల్ బాసిదు, మాట్లాడుతూ గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన గుంతకల్ నియోజకవర్గం జనసేన సమన్వయ బాధ్యుడైనటువంటి వాస్తగిరి మణికంఠ నీ స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలి అదేవిధంగా అహంకారపూరితమైన మాటలు మాట్లాడకుండా విలువలతో కూడిన మాటలు మాట్లాడాల్సిందిగా తెలియజే స్తూ ,మరి అదే విధంగా 2024-25 విద్యా సంవత్సరంగాను తల్లికి వందనం విచ్చేసినట్టు బడ్జెట్లో చూపించడం జరిగింది. మీరు ఏదైనా హుందాగా మాట్లాడాల దంచుకుంటే ఆ తల్లికి వందనం ఎవరికి ఇచ్చారు ,ఎప్పుడు ఇచ్చారు ,ఎంత ఇచ్చారో చెప్పాలి. ఇలాంటి అనుచుతు వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని వాసగిరి మణికంఠ అంటే ఎవరో మాకు కూడా తెలియదని ఒక కౌన్సిలర్ అయిన నాకే నీ గురించి తెలియకపోతే సామాన్య ప్రజలకు నువ్వు ఎలా తెలుస్తావని నువ్వు అమాయకులైన జనసేన కార్యకర్తలు ఎంటబెట్టుకొని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదనీ గట్టిగా హెచ్చరించారు. ఏదైనా మాట్లాడే ముందు రాజ్యాంగం అనేది ఒకటుంటుంది దాన్ని చదువుకొని మాట్లాడాల్సిందిగా ఎవరిని ఎలా మాట్లాడాలో తెలుసుకొని మాట్లాడాల్సిందిగా వాసగిరి మణికంఠను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 08, మార్చి 2025

ఈ క్రాప్ బుకింగ్‌పై తనిఖీ

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..

విశాలాంధ్ర-చిలమత్తూరు : చిలమత్తూరు మండలంలోని దేమకేతేపల్లి, మొరసలపల్లి సోమగట్ట గ్రామాలలో రబీ 2024-25 ఈ క్రాప్ (పంట నమోదు) మీద జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో భాగంగా దేమకేతేపల్లి గ్రామంలో అంజినప్ప, పొలం ఖాతా 518, ఎల్పిఎం నెం:2405,లో వేసిన వరి పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. మొరసలపల్లి గ్రామంలో శ్రీనివాస రెడ్డి, ఖాతా నెం : 392, సర్వే నెం. 259-లో వేసిన ఉల్లి పంట వివరాలు అలానే సోమగట్ట గ్రామంలో వెంకట రెడ్డి, ఖాతా నెం: 566, సర్వే నెం.46-1లో వేసిన మొక్కజొన్న పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. పై రైతులతో ఈ-క్రాప్ బుకింగ్ విధానం పంట దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా కానుక మాకలపల్లిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రీసెర్వే ప్రాజెక్టును పర్యవేక్షణ లో భాగంగా తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో హిందూపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ చిలమత్తూరు తహశీల్దార్ వెంకటేష్ మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, సహాయకులు, వీఆర్వోలు, రఘునాథ్, సర్వేయర్స్, కోదండపాణి, కృపావతి, రైతులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ..

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికికై తన వంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. శుక్రవారం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని దీనికై ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో " షీ " బాక్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కలెక్టరేట్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎ.ఓ.) విభాగం వద్ద ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న "షి "బాక్స్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపా రు. ఈ సందర్భంగా షి బాక్స్ ఏర్పాటుకు సహకరించిన కలెక్టర్ కు జిల్లా జేఏసీ నాయకులు

కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జేఏసీ నాయకులు మైనుద్దీన్ తదితరులు మాట్లాడుతూ ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మహిళా విభాగం రాష్ట్ర చైర్పర్సన్ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మహిళ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే క్రమంలో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో "షి" బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫిర్యాదులను "షి" బాక్స్ ద్వారా విన్నవించుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ఆయా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగినీల సమస్యలను పరిశీలించి ఆయా శాఖలు సత్వర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకొని మహిళా ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సదరు ఫిర్యాదుదారురాలి యొక్క వివరాలు గోప్యంగా ఉండేందుకు వీలుంటుందని అందువల్ల అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. శ్రీమతి ఎం.విజయ భారతి, ఏపీ జెఏసి అమరావతి మహిళా చైర్పర్సన్, శ్రీ స్.హ.ఎం.మైనుద్దీన్ , శ్రీ జి.వై.పపి రావు , జనరల్ సెక్రటరీ , శ్రీ మధు నాయక్ ,ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు, శ్రీమతి గీతాంజలి, సెక్రటరీ శ్రీమతి సుభాషిణి, డివిషనల్ సెక్రటరీ, శ్రీమతి రమాదేవి, జనరల్ సెక్రటరీ , శ్రీమతి ప్రభావతి , కో చైర్పర్సన్ , శ్రీమతి రమాదేవి ,కమ్యూనిటీ ఆర్గ నైజర్ మెప్మా , రుక్మిణి ,కండక్టర్ అమీనా బాను ,ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ గుర్రప్పకు సన్మానం

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక కేంద్రంలో పోలీస్ స్టేషన్ నందు జమీందారుగా విధులు నిర్వహిస్తున్న గుర్రప్పకు ఏఎస్ఐ పదోన్నతి పొందడంతో స్థానిక తలుపుల మండలం సీపీఐ నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు ఎల్వి రమణ, డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంజనబాబు ఏఎస్ఐ గుర్రప్పను సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఖాదర్బాషా తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల ఒప్పందం అమలు చేయాలి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు సిఆర్పిలు ఫ్లి కార్డును పట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో 21రోజుల పాటు చేపట్టిన సమ్మె కాలపు ఒప్పందాలను వెంటనే కూటమి ప్రభుత్వం అమలు చేయాలని. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో హెచ్ఆర్ పాలసీ అమలు చేసి గ్రాట్యుటి, పదవి విరమణ 62 ఏళ్లకు పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సి.ఆర్.పి (క్లస్టర్ రీసెర్చ్ పర్సన్) లు భీమరాజు, ఆనంద్, శ్రీనివాస్,బుడెన్ సబ్,తిప్పేస్వామి అజార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడోత్సవాలకు బుక్కపట్నం గ్రౌండ్ ముస్తాబు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రమైన బుక్కపట్నంలో రాష్ట్ర స్థాయి డైట్ విద్యార్థుల క్రీడోత్సవాల కోసం బుక్కపట్నం డిగ్రీ కళాశాల ఆటస్థలం ముస్తాబు అవుతోంది. ఈనెలలో బుక్కపట్నంలో వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుక్కపట్నంలో నూతనంగా నిర్మిస్తున్న డిగ్రీ కళాశాల భవనం పక్కన ఆటస్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ కత్తి నాగలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో జెసిబి ఏర్పాటు చేసి ఆటస్థలాన్ని చదును చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో రాష్ట్ర స్థాయి పోటీలకు వసతులు కల్పిస్తామని, పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి,పోటీలను దిగ్విజయంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాదిక్ వలి, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ,రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ నిధి పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని పోస్ట్ కార్యాలయం వద్ద శుక్రవారం భారత ప్రధానమంత్రి విశ్వకర్మ నిధి పథకం ద్వారా పలువురు చేతివృత్తిదారులు శిక్షణ పొంది సామాగ్రి కోసం దరఖాస్తు చేసుకున్న కొట్టువారి పల్లి గ్రామానికి చెందిన మహేష్ బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతనికి సామాగ్రిని బిజేపి పార్టీ మండల అధ్యక్షులు వేమ నారాయణ ఆధ్వర్యంలో మేకల శ్రీనివాసులు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు చేతలు మీదుగా పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి వృత్తి చేసుకుంటూ పనిముట్లు లేక ఇబ్బందులకు గురికాకుండా వారి కుటుంబ పోషణ కొరకు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి 18 రకాల పనిముట్లను సాయం అందించిన నరేంద్ర మోదికి కృతజ్ఞతలను తెలిపారు. ఈకార్యక్రమంలో ఐ.రాము, సానే వారి పల్లి రాజారెడ్డి, తిప్పన్నా, డాక్టర్ లక్ష్మీనారాయణ, జి.రమణ, శివ, బాలు, కృష్ణారెడ్డి, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐసిడిఎస్, మెప్మా ఆధ్వర్యంలో టుకే రన్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ డి.రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి. మహేష్, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, సిడిపిఓ కె.శాంతి, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, మంజుల, సునీత రెడ్డి, నాగమణి, రాష్ట్ర కురవ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనల్లి ఆనంద్, వెంకటలక్ష్మి విజయలక్ష్మి తోపాటు ఐసిడిఎస్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూముల కబ్జాను అరికట్టాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసే వారిని అరికడుతూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయములో గల డిఏఓ కతిజూన్ కుబ్రా కు వినతి పత్రాన్ని బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ శాఖ వినయ్ కుమార్‌తో పాటు పరుగురు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం రూరల్ ప్రాంతాల్లో ఇటుక బట్టి ఫ్యాక్టరీలు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని, అందులో పనిచేసే వాళ్లు కూడా ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తులు అని మట్టిని కూడా అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు అనుకొని 50 సెంట్లు ప్రభుత్వ భూమి కలదని అక్కడ కొంతమంది నాయకులు అక్రమంగా ఎమ్మార్వో ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు పొందడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. కొన్నిసాకులు చూపి విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు కాజేయాలని చూస్తున్నారని తెలిపారు. బత్తలపల్లి ఎమ్మార్వో ఏడు మందికి పొజిషన్ సర్టిఫికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. అక్కడ ఇల్లు కోల్పోయిన వారిలో ఎస్సీ బీసీలు కూడా ఉన్నారు

కాబట్టి మీరు తగిన విచారణ జరిపి బహుజనులకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రస్తుతం పట్టాలు పొందిన వారు పొందేందుకు సిద్ధంగా ఉన్న వారంతా ఒకే సామాజిక వర్గం కావడంతో ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ సామాజిక వర్గాల వారు అభ్యంతరం తెలుపుతున్నారని తెలిపారు. ఒకే సామాజిక వర్గానికి పొజిషన్ సర్టిఫికెట్లు ఎలా ఇస్తారని బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో వారు ప్రశ్నించడం జరిగిందన్నారు. అక్కడ ఉన్నటువంటి చింత వనములో చెట్లను కొట్టేసి రెండు ఎకరాల భూమిని కూడా అక్రమాలకు గురి చేయడం జరుగుతోందని తెలిపారు. తగిన విచారణ జరిపి బత్తలపల్లి ఎమ్మార్వోపై ఆక్రమిస్తున్న వారందరిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 10న సోమవారం శ్రీ సత్యసాయి జిల్లాలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం అనుబంధ సంస్థలు ఏపీ రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహాదేవ్, అంకె ఆదినారాయణ, హైదర్ వలీ, ఎస్షైబ్ భాష, మారుతి, అగ్గి రామ్మోహన్, చింతా ముత్యాల పలు సిపిఎం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన జిల్లాలోని కలెక్టరేట్ ముట్టడిని నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాన్ని మానుకోవాలంటే పెద్ద ఎత్తున పోరాటం సలుపుతున్నామని తెలిపారు. రైతు సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పట్టాలకు గిట్టుబాటు ధర, బీమా సౌకర్యం కల్పించాలని, హంద్రీనీవా కాలువలను వెడల్పు చేస్తూ అన్ని చెరువులకు నీటిని సరఫరా చేయాలని, సాగులో ఉన్న వారికి మాత్రమే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని, షెడ్యూల్ పేరుతో సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయని ప్రాంతాలలో భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టు

రైతుల ప్రోత్సాహక బకాయిలు 72 కోట్లు వెంటనే విడుదల చేయాలని, రైతుల అకౌంట్లోకి జమ చేయాలని వారు తెలిపారు. కరెంటును ఒకేసారి పగలు పంపిణీ చేయాలని, పంట కాలువలను మరమ్మత్తు చేయాలని, పాల రైతులకు గిట్టుబాటు ధర ,పశుగ్రాసం, దానా, వైద్య సౌకర్యాలు ప్రభుత్వమే భరించాలని తెలిపారు. దాణాపై 50 శాతము సబ్సిడీ ఇవ్వాలని తెలిపారు. ఆవులకు గేదెలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ పథకం ప్రచారం చేసి అమలు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై విధించే మూడు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పైవిధంగా తాము 17 సమస్యలను పరిష్కరించేంతవరకు తాము ఐక్యమితంగా పోరాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ ఫిబ్రవరి 7వ తేదీ విడుదలై మార్చి 6 తో ముగింపు ఇవ్వగా తాజాగా మార్చి13 వరకు దరఖాస్తు గడువును పెంచినట్లు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని ఎస్సీ,ఎస్టీ బిసి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల వెబ్సైట్ నందు గాని,పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ ని గాని సంప్రదించాలని కోరారు.

చోరీ కేసులో మూడేళ్ల జైలు శిక్ష..

విశాలాంధ్ర-పుట్టపర్తి : తాళం వేసిన యిళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీకి పాల్పడిన కేసులో నేరం నిరూపితం కావడంతో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.రాకేష్ శుక్రవారం తీర్పును వెల్లడించారు. ధర్మవరం మండలం ఉప్పులేసినపల్లి గ్రామానికి చెందిన భీమనేని అమరనాథ్ నాయుడు. బుక్కపట్నం పోలీసు స్టేషన్ పరిధిలో తాళం వేసిన యిల్లను లక్ష్యంగా చేసుకొని పక్క ప్రణాళికతో తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. చోరీపై క్రైమ్ నంబర్ 128/2020, క్రైమ్ నంబర్ 196/2020 క్రింద రెండు కేసులను బుక్కపట్నం పోలీసులు భీమనేని అమరనాథ్ నాయుడు పై నమోదు చేశారు. కేసు విచారణలో ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రాజేంద్ర ప్రసాద్ వాదనలు వినిపించారు. నేరం రుజువు చేయడంలో పోలీసులు సమగ్రదర్యాప్తు ద్వారా ముద్దాయినేరం చేశారనే బలమైన సాక్ష్యములను కోర్టు ముంగిట నిరూపించడంతో పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే రాకేష్.రెండు చోరీ కేసుల లోనూ వేర్వేరుగా ముద్దాయి అమరనాథ్ నాయుడు కు మూడేళ్ల జైలు శిక్ష. 500 జరిణామా విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించారు. ఒక వేళ జరినామా చెల్లించని పక్షం లో మరో 15 రోజులు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పు లో వెల్లడి చేసారు. కాగా భీమనేని అమర్నాథ్ నాయుడు అక్టోబర్ 25 2021 సంవత్సరం నుండి జ్యుడీషియల్ రిమాండ్‌లో కొనసాగుతుండడం విశేషం నేరం నిరూపించడంలో బుక్కపట్నం కోర్టు కానిస్టేబుల్స్ పెద్దిరెడ్డి కొండారెడ్డి పనితీరును క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ విధి నిర్వహణను ఏపిపి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

భజన మందిరానికి పోతుల కుటుంబం విరాళం



విశాలాంధ్ర-గోరంట్ల : పట్టణంలో శ్రీ సత్య సాయి భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా భజన మందిరాన్ని నిర్మిస్తున్నారు. శ్రీ సత్య సాయి బాబా భజన మందిరానికి తన వంతు సహాయంగా గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామపంచాయతీ బాలన్న గారి పల్లి చెందిన సామాజిక సేవకులు, మాజీ అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్, శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ ట్రెజరర్ పోతుల రామకృష్ణారెడ్డి 20 వేల రూపాయల విరాళం ను అందజేశారు,శుక్రవారం పోతుల వ్యవసాయ క్షేత్రంలో శ్రీ సత్యసాయి బాబా భజన మండలి సభ్యుడు సుబ్బరాయుడుకు అందజేశారు,ఈ సందర్భంగా పోతుల రామకృష్ణారెడ్డికి శ్రీ సత్య సాయి బాబా భజన మండలి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చలివేందల సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

స్వామి వారి హుండీ లెక్కింపు..

విశాలాంధ్ర-కదిరి టౌన్: శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, కదిరి కి సంబంధించిన హుండిల లెక్కింపు కార్యక్రమము శుక్రవారము లెక్కింపు పూర్తి అయినట్లు ఆలయ ఇఓ వెండిదండి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ఉండిల లెక్కింపు తో అరవై రెండు లక్షల

డెబ్బై మూడు వేల ఏడు వందల నలబై ఒకటి నగదుగా వచ్చినట్లు తెలిపారు. మొత్తము 47 రోజులకు సంబంధించిన మొత్తంగా పేర్కొన్నారు. బంగారు 20 గ్రాములు, వెండి 340 గ్రాములు కలదు. విదేశి కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ (అమెరికా) : 55 డాలర్స్ హుండీల లెక్కింపు కార్యక్రమము ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి అధ్వర్యములో లెక్కింపు చేపట్టడమైనది. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా శ్రీ.యన్.ప్రసాద్, తనిఖీఅధికారి, దేవాదాయశాఖ, హిందూపురము డివిజన్ వారు హాజరు అయినారు. హుండి లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది మరియు కెనరా బ్యాంకు, కదిరి మేనేజర్ శ్రీ.అనంత్ బాబు మరియు కెనరా బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చాలి..
మహిళలు కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో 2వ వార్డు

తిమ్మాపురం ఇంది రమ్మ కాలనీ దాదాపుగా 250 కుటుంబాలు ఉన్నాయి, కాలనీలో అందరూ కూడా రోజువారి కూలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. తాగునీరు రాక గత సంవత్సరమైంది నీళ్లు రాకపోవడంతో వాటర్ ట్యాంకు ద్వారా 600 రూపాయలు పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి ఉంది అనేకమార్లు ప్రతి అధికారికి విన్నవించడం జరిగింది. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు శుక్రవారం మహిళలు ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రేపటి నుండి తాగు నీళ్లు వాటర్ ట్యాంకు ద్వారా సరఫరా చేస్తామని ఒక వారంలో తాగునీటిసమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరి, రమేష్, తిమ్మాపురం ఇందిరమ్మ కాలనీ వాసులు రేష్మ ,సుజాత , షా బీనమ్మ, మంజు, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - అగళి : మండలంలోని హళ్లికేరా గ్రామానికి చెందిన బసవరాజు జీవితంపై మనస్థాపం చెంది తన పొలంలో విషం తాగి ఆత్మహత్య చేసుకొన్నా సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. ఎస్సై వీరేష్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బసవరాజు జయమ్మ లకు గత 27 సంవత్సరాల క్రితం పెళ్లి కాగా వారికి ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలకు వివాహం కాగా కుమారుడు బెంగళూరులో కూలి పని చేసుకుంటుండగా అతనికి తోడుగా తల్లి జయమ్మ బెంగళూరులోనే ఉంటుందని తరచూ బసవరాజు కూడా బెంగళూరులోనే ఆమెతో ఉండేవాడని ఈ క్రమంలో బసవ రాజు తన భార్య జయమ్మ ను స్వగ్రామానికి రావాలని పలుమార్లు విన్నవించిన ఆమె స్వగ్రామానికి రావడానికి నిరాకరించడంతో బసవరాజు జీవితంపై మనస్థాపం చెంది తన తోటలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ వివరించారు. మడకశిర హాస్పిటల్ లో చికిత్స పొందుతు మృతి చెందారని తమకు సమాచారం మేరకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ వివరించారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-అమరాపురం: టిడిపి మండల కన్వీనర్ గణేష్ ,టిడిపి నాయకులు అలుగుండేగౌడ్ , జయప్ప, లింగేగౌడ్‌లు పనుల నిమిత్తం మడకశిర వెళ్లి,తిరిగి వస్తు అమరాపురం తహసిల్దార్ కార్యాలయం సమీపంలో టిడిపి కన్వీనర్ కారు ముందు చక్రం బరస్ట్ కావడంతో ప్రక్కలోని గుంతలోకి దూసుకెళ్లింది. అయితే అదృష్టవశాత్తు మట్టి దిబ్బ ఉండడంతో ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నారు. ఇందులో అలుగుండేగౌడు, జయప్ప,లింగేగౌడ్ లకు చిన్నపాటి గాయాలు తగలడంతో సమీపంలోని గుండేగౌడ ఆసుపత్రి నందు ప్రథమచికిత్స పొందారు. సంఘటన సమాచారం అందడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామిలు చరవాణి ద్వారా ప్రమాద సమాచారాన్ని, ఆరోగ్య పరిస్థితులపై వాకబు చేశారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన తెలుసుకున్న మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మైనార్టీ సెల్ కార్యదర్శి దాదా పీర్, యువ నాయకుడు శివకుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, టిడిపి నాయకులు ,మంజునాథ్ తదితరులు పరామర్శించారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ రామాంజనేయులు పరిశీలించారు.

నాటు సారా రహిత గ్రామాలుగా మారుద్దాం

విశాలాంధ్ర-సంబులపూలకుంట: మండల పరిధిలోని తాండాలు, గ్రామాల్లో నాటు సారా తయారీని నిర్మూలించి నాటు సారా రహిత గ్రామాలుగా మార్చాలని ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి మాట్లాడుతూ నాటు సారా వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యర్థ పదార్థాలతో,అనారోగ్యాన్ని కలిగించే విషపూరిత పరుగుల మందులతో నాటు సారాని తయారు చేస్తున్నారని, దానిని ప్రజలు సేవిస్తే ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మండల, గ్రామ స్థాయి అధికారులు నాటుసారా వల్ల కలిగే అనర్థాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తాగడం మాన్పించాలని, అలాగే ఎక్కడైనా నాటుసారా తయారుచేస్తుంటే పోలీసులకు,గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తలకు,ఇతర శాఖల అధికారులకు సమాచారమివ్వాలని, సారా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఈవోఆర్డీ మాధవ రెడ్డి, ఎస్సై వలి భాష, హెడ్ కానిస్టేబుల్ నరసింహమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం : రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 380మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నామ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు పోలా వెంకటమ్మ, కీర్తిశేషులు పోలా తిరుపతమ్మ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలను వారు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా నిలుస్తాయని, దాతలు కూడా ముందుకు రావాలని, మానవతా విలువలు పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బీసీ, ఈడబ్ల్యూఎస్, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, బలిజ కులాల మహిళలకు టైలరింగ్ నేర్చుకొనుటకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసక్తి గల మహిళలు 18 సంవత్సరాలు పైబడి 50 సంవత్సరాల లోపు గల మహిళ అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి కలవారు ఓబిఎంఎంఎస్ లాగిన్ యందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చీరలు ఇచ్చి మోసపోయాను.. న్యాయం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని దాసరి నాగభూషణం లక్ష్మీ హన్సిక సిల్క్ సారీస్-ముక్తాపురం బాలకృష్ణ ల వద్ద తెలంగాణ లో రిటైల్ షాపు యజమాని వంగేపల్లి శశి మేనేజింగ్ డైరెక్టర్ ముగ్ధ అనువారు ధర్మవరం నుంచి ఒక కోటి 73 లక్షల రూపాయల విలువ గల పట్టు పావడాలు, ఒక కోటి 80 లక్షల రూపాయల విలువగల పట్టుచీరలను వారు కొనుగోలు చేయడం జరిగిందని, డబ్బులు ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తోందని తెలియజేస్తూ ఆమెపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు దారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

తోలుబొమ్మల తయారీ రంగంలో..
ధర్మవరం పురపాలక స్థాయిలో ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పురపాలక సంఘం యందు మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన సాయి నగర్ కాలనీవాసులైన శారదాంబ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు అయిన కే జ్యోతమ్మ తయారుచేసిన తోలుబొమ్మల తయారీ రంగంలోనూ, పారిశ్రామిక వేత్తగాను మంచి ప్రతి ఘనపరిచినందుకు మిషన్ డైరెక్టర్ మెప్మా గుంటూరు వారు ప్రేరణ సఖికి ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమ ఎంపికలో ధర్మవరం పురపాలక స్థాయిలో ఎంపిక కావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతుని మీదుగా డ్రెస్ కోడ్ను అందజేయడం జరిగింది. జ్యోతమ్మ శ్రీ సత్యసాయి జిల్లాస్థాయిలో పుట్టపర్తి నందు జరుగు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రేరణ సఖి ప్రశంసా పత్రమును అందుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ తోపాటు టిపిఆర్ఓ విజయభాస్కర్ రాయల్, సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 08, మార్చి 2025

చాళుక్య వంశ వారసుడు



విశాలాంధ్ర-గోరంట్ల : విజయనగర మహా సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజవంశాలు సంగమ,సాళువ,తుళువ,అరవీటి రాజవంశాలలో తుళువంశ రాజులకు దక్కిన ఖ్యాతి మరెవరికి దక్కలేదు. ఏరాజ వంశం గురించి అంత ఎక్కువగా సమాచారం లభ్యం కాలేదు. కానీ తుళువ వంశ వివరాలు నాటి సాహిత్య గ్రంథాలు, శిలా శాసనాలు, తామ్ర శాసనాలు, కైఫియత్తుల ద్వారా తెలుస్తున్నాయి. వరాహపురాణం, సాళువాభ్యుదయం,ఆముక్త మాల్యద, మనుచరిత్ర, పారిజాతాపహరణం, అచ్యుత రాయాభ్యుదయం, వరదాంబిక పరిణయం తదితర గ్రంథాల్లో తుళువ వంశ రాజుల చరిత్రను పేర్కొన్నారు. అదేవిధంగా తుళువ వీర నరసింహరాయల శాసనాల నుండి సదాశివరాయల కాలం వరకు రాసిన పలు శాసనాల్లో తుళువ వంశావళి ఉంది. 'నంది మల్లయ్య-ఘంట సింగయ్య' జంటకవులు రాసిన 'వరాహ పురాణం'లో తొలిసారిగా తుళువ వంశ ప్రశస్తి కనిపిస్తుంది. ఈశ్వర నాయక,నరసనాయక సాధించిన యుద్ధ విజయాల గురించి విపులంగా రాశారు.వీరనరసింహరాయల 1505 నాటి నగరిగెరె రాగి పలక శాసనం తుళువ వంశావళి గురించి ఎంతో సమాచారాన్ని తెలుపుతున్నది. సామాన్య శకం 1509 లో పట్టాభిషిక్తుడైన శ్రీక్రిష్ణదేవరాయలు చెక్కించిన శిలాశాసనాల్లో, రాగి పలక శాసనాల్లో మరియు సమకాలీన సాహిత్యంలో చంద్రుడు, యయాతి- దేవయాని,తుర్వసుడు వద్ద నుంచి తిమ్మభూపతి అచ్యుత దేవరాయల దాకా తుళువ వంశ రాజుల పేర్లను పొందుపరచారు. హంపి విరూపాక్షాలయం మహా మండపం తూర్పు రాజగోపుర నిర్మాణాన్ని తెలియజేస్తూ రాయించిన రాతి శాసనంలో తుళు వంశావళి చాలా చక్కగా కనిపిస్తుంది. శ్రీక్రిష్ణదేవరాయల కాలంలో వచ్చిన సాహిత్యంలో తుళువ వంశ చరిత్ర పొందుపరచబడింది. వివిధ కాలాల్లో వెలువడిన సాహిత్యంలో వివిధ సందర్భాల్లో రాజ్యమంతటా వెలసిన పలు శిలా శాసనాల్లో రాగిపలక శాసనాల్లో నిక్షిప్తమై ఉన్న తుళువంశ వివరాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. తాము చంద్రవంశోద్భవులమని, తుర్వసుని వారసులమని నరస నాయకుని నుంచి సదాశివరాయల వరకు అందరూ సగర్వంగా చెప్పుకొన్నారు. తుళు వంశం అనే పదం మొదటిసారిగా వరాహ పురాణంలో కనిపిస్తున్నది. అంతేగాక వరాహ పురాణ కృతి భర్త నరస నాయకుడిని చాళుక్య నారాయణ బిరుదుతో సంబోధించింది. కర్ణాటకలోని తుళునాడుకు-నరసనాయకుని పూర్వీకులైన తండ్రి తాతలైన ఈశ్వర తిమ్మ భూపతులకు ఎటువంటి సంబంధ బాంధవ్యాలు లేవు. తురువసు అనే పదం కాలక్రమంలో అపభ్రంశమై తులువసుగా మారి ఉండవచ్చు. ఆ తర్వాత తుళువ అయి ఉండవచ్చు. శ్రీక్రిష్ణదేవరాయల వారి పూర్వీకులు తుర్వసుని వారసులైన చంద్రవంశానికి చెందినవారు. యయాతి కుమారుడైన తుర్వసుని సంతతి వారమని క్రిష్ణరాయలకు ముందు తర్వాత రాజులు తెలియజేశారు. తిమ్మ భూపతి భార్య పేరు దేవకీదేవి.ఆమె పేరు మీద దేవికాపురం అనే పట్టణం అప్పట్లో వెలసింది.తమిళనాడు లోని తిరువణ్ణామలై సమీపంలో దేవికాపురం వుంది.దేవికాపురం లో తిమ్మ భూపతి నిర్మించిన దేవి దేవాలయంలోని ఒక స్తంభంలో తిమ్మ భూపతి శిల్పం కలదు.దేవకీదేవి బంధుగణం తిరువణ్ణామలై పరిసరాల్లో నేటికీ వున్నారు.తిమ్మభూపతి-దేవకీదేవి సుపుత్రుడు ఈశ్వరనాయకుడు. ఈశ్వరనాయకునికి బుక్కాంబ గౌరాంబ - ఇద్దరు భార్యలు.వారికి నరసింహ(నరస)-తిమ్మ అని ఇద్దరు కుమారులు.నరస నృపతికి తిప్పాంబ-నాగలాంబ-ఓబాంబ ముగ్గురు భార్యలు.తిప్పాంబ పుత్రుడు వీర నరంహదేవ రాయలు,నాగలాంబ కుమారుడు శ్రీ క్రిష్ణదేవ రాయలు,ఓబాంబ కొడుకులు రంగరాయలు మరియు అచ్యుతదేవ రాయలు. శ్రీ క్రిష్ణదేవ రాయల తల్లి నాగలాంబ సొంతూరు. తిరుపతి సమీపంలోని నాగలాపురం.శ్రీ క్రిష్ణదేవ రాయల సుపుత్రుడు తిరుమల దేవ మహా రాయలు(గోరంట్ల శాసనాలు-1524), రంగరాయల కుమారుడు సదాశివ దేవ మహా రాయలు.ఇవి స్థూలంగా విజయనగర సామ్రాజ్యాన్ని విజయ పథంలో నడిపించిన "తుళు వంశం" ప్రభువుల పేర్లు.గీ. ఇట్లు తుళువాన్వయా గ్రణీ యీశ్వరుండు,పూర్వ జన్మ తపఃఫలంబునం గులంబు ధన్యత వహింప గన్నపుత్రకులలోన బ్రభుత గైకొని నరసింహపార్థివుండు. 37'వరాహ పురాణం' లో పేర్కొన్న 'చాళుక్య నారాయణ' బిరుదును బట్టి నరసనాయకుడు చాళుక్య వంశ వారసుడుగా భావించవలసి వస్తున్నదని మైనాస్వామి వివరించారు.

గిట్టుబాటు ధర కల్పించాలంటూ పాదయాత్ర

విశాలాంధ్ర - ఉరవకొండ : రైతులు పండించిన అన్ని పంటలకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉరవకొండ నుంచి అనంతపురానికి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్ర నాయకులు రాంభూపాల్, మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని గిట్టుబాటు ధరను కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా విఫలం చెందాయి అన్నారు. పత్తి, మిరప కంది, పప్పు శనగ సీడ్ జొన్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని అలాగే 2024 25 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబీ సీజన్లో పంటలు నష్టపోయిన రైతులకు పంటల భీమా పంట నష్టపరిహారాన్ని అందించాలన్నారు. గిట్టుబాటు ధర లేక రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియచేయడానికి ఉరవకొండ నుంచి అనంతపురానికి పాదయాత్ర చేపట్టామని ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి నాగరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు కృష్ణమూర్తి, రామిరెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, బీహెచ్ రాయుడు, మధుసూదన్ నాయుడు తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

తిమ్మమ్మ మర్రిమానును సందర్శించిన డీఎస్వో

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను ను జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. వీరికి భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు,కమిటీ సభ్యులు వెంకటనారాయణ,డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మి నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఏపీ టూరిజం గైడ్ మనోహర్ తిమ్మమ్మ చరిత్రను వారికి వివరించారు.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: మహిళా సాధికారతతో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తూ ఉన్నామని తైల సాంకేతిక కళాశాల డైరెక్టర్ డా.జీవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లింగ సమానత్వాన్ని సమాజంలో పెంపొందించాలని కోరారు. భేటీ బచావో బేటీ పడావో అనే నినాదం యొక్క ఉన్నత ఉద్దేశాన్ని సభికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఏ స్వరూప రాణి , డిప్యూటీ రిజిస్టర్ శ్రీ బి దుర్గా ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్ లహరి , మహిళ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-రాప్తాడు : మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి రాణిస్తే సమాజ అభివృద్ధి సాధ్యమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు ఒకటేనని వారి మధ్య వ్యత్యాసాలు చూపడం చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం మహిళలకు వివిధ ఆటలపోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, ఏఓ పద్మావతి, సర్పంచ్ సాకే తిరుపాలు, పీడీలు కేశవమూర్తి, రాజశేఖర్, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి : పెద్దవడుగూరు మండల కేంద్రంలోని పేట శివాలయంలో శుక్రవారం సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ సుంకన్న నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా ఎస్సై ఆంజనేయులు హాజరై ప్రారంభించారు. కర్నూలు శాంతారామ్ కంటి వైద్య నిపుణుల బృందం 150 మందికి పరీక్షలు నిర్వహించగా ఇందులో 75 మందికి కంటి ఆపరేషన్లకు వైద్యులు ఎంపిక చేశారు. ఈ వైద్య శిబిరానికి ముందుండి నిర్వహించిన సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-రాప్తాడు :ఎందరో వనితల కష్టానికి గుర్తింపే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని ఐసీడీఎస్ సూపర్వైజర్లు జి. నాగరత్న, హేమలత అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళలు, గర్భిణులు, బాలింతలతో కలిసి రాప్తాడులో ర్యాలీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల వివక్షతను పొగొట్టడమే ఈ దినోత్సవ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలంటే విద్య కీలకమన్నారు. నేటి సమాజంలో మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలోఐసీడీఎస్ సూపర్వైజర్లు జి.నాగరత్న, హేమలత, ఏఎన్ఎం లీలావతి, అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, భారతి, సావిత్రి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఉత్తమ పురస్కారాలు అందుకున్న సర్పంచ్



విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయతీ సర్పంచ్ భాగ్యమ్మ ఢిల్లీ నందు పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు, సాధికారత గురించి, ఢిల్లీలో వాణి వినిపించారు. మహిళ సాధికారతతో ఉమ్మడి జిల్లాలో ఏకైక సర్పంచుగా ఎన్నికైన భాగ్యమ్మ ను ఉత్తమ సర్పంచుగా గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని, కిరికెర 1 పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కిరికిరా పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం ఆధ్వర్యంలో, మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా, కిరికెర సచివాలయ సిబ్బంది ఉమ్మడి జిల్లాలో ఉత్తమ సర్పంచ్గా ఎన్నికైన సర్పంచ్ భాగ్యమ్మ ను కిరికెర పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా సర్పంచ్ను ఘనంగా సన్మానించారు.

ఘనంగా ఐరావత వాహనోత్సవం

విశాలాంధ్ర - ఉరవకొండ : పట్టణంలోని గవిమఠం శ్రీస్థిత చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఐరావత వాహనోత్సవం ఘనంగా జరిగింది. చంద్రమౌళీశ్వరుడి ఉత్సవ విగ్రహాన్ని ఐరావతం మీద ఉంచి చిన్న రథంపై ఊరేగించారు. ఈకార్యక్రమంలో గవిమఠం పీఠాధిపతి శ్రీచెన్నబసవ రాజేంద్ర స్వామి, ఉత్తరాదికారి శ్రీకరిబసవ రాజేంద్రస్వామి,ఆదోని చౌకిమఠం పీఠాధిపతి శ్రీకల్యాణి స్వామి, మఠం సహాయ కమిషనర్ రాణి, ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంఘం నాయకులు మఠం సిబ్బంది గోపి, నారాయణస్వామి, అర్చకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి జనసేనలోకి 200 కుటుంబాలు చేరికలు

విశాలాంధ్ర-ధర్మవరం : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం మండలం, నిమ్మల కుంట గ్రామంలో 200 కుటుంబాలు చేరారు. జనసేన పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ సింగంశెట్టి ఉమాదేవి, సింగంశెట్టి లక్ష్మీనారాయణ, సింగంశెట్టి కుళ్లాయప్ప,సింగంశెట్టి కృష్ణమూర్తి, బాబు, పద్మావతి, రమాదేవి, శిరీష, రామాంజనమ్మ, తదితరులు వీరందరికీ చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చి ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతలకు అనుకూలంగా పని చేసి జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్కి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధికి మనమందరం పాటుపడాలని,ప్రజా సమస్యల పరిష్కారమే మన పార్టీ యొక్క ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం అమిద్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎడ్యుటర్ ఎస్ఎండి షఫీ, సి హెచ్ ఓ నాగరంగయ్య విద్యార్థులకు బాల్యవివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక శరీరిక మానసిక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం లింగవివక్ష నిర్మూలన పిసిపి ఎన్డిటి చట్టం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రామ్మోహన్ ఇతర ఉపాధ్యాయులు ఆశాలు పాల్గొన్నారు.

ఎన్నిక ఏదైనా.. గెలుపు కూటమిదే

విశాలాంధ్ర-గుంతకల్: ఇకపై జరిగే ప్రతి ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరాల్సిందే ఆ ఎన్నిక ఏదైనా గెలుపు కూటమిదే అని గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు జయరాం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కార్యలయంలో మాట్లాడుతూ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్ కుటుంబ సాధికారిక సారథుల నియామక కార్యక్రమం నిర్వహించారు. గుంతకల్ నియోజకవర్గంలో పట్టణాలలో కౌన్సిలర్, గ్రామాలలో సర్పంచ్ ఎలక్షన్లు ఎంపీటీసీ, జడ్పీటిసి ఎలక్షన్లు. ఎన్నికలు ఏవైనా టిడిపి జెండా ఖచ్చితంగా ఎగరాల్సిందే. కేవలం 40 రోజులలో గుంతకల్ ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంని గెలిపించుకున్నాం. అదేవిధంగా జరగబోయే ఎన్నికలలో ప్రతి అభ్యర్థి 500 ఓట్ల పైన మెజారిటీలితో గెలుపొందే విధంగా కింద స్థాయిలో తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి ప్రతి 30 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సారథిని నియమించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , కేసీ హరి, తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,అంజి గుమ్మనూరు వెంకటేష్, లాయర్ కృష్ణారెడ్డి, సింగల్ విండో మల్లికార్జున, జడ్పీటిసి కదిరప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాయామశాల ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - గుత్తి : మునిసిపల్ పరిధిలో ప్రజల ఆరోగ్యం కొరకు వ్యాయమ శాలలు ఏర్పాటు చేయాలని గుత్తి మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియాకు శుక్రవారం గుత్తి కోట సంరక్షణ సమితి టీం సభ్యులు వినతిపత్రం అందజేశారు. గుత్తి మునిసిపల్ కార్యాలయం లోని కమీషనర్ ఛాంబర్లో కమీషనర్ జబ్బార్ మియాను మర్యాద పూర్వకంగా కలిసి గుత్తి మునిసిపల్ పరిధిలో వ్యాయామ శాలలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కమిషనర్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల లీగల్ సెల్ శాశ్వత సభ్యులు,గుత్తి కోట సంరక్షణ సమితి లీగల్ సలహాదారు గంగాధర్ కుమార్, సమితి ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, యువజన సమితి కన్వీనర్ హెచ్.ఎం. జీలాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రమైన బుక్కపట్నంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుక్రవారం ఖిద్మత్ ఎబిఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో 65మంది, విద్యార్థి,విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని కమిటీ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులు ఎవరు పరీక్షలకు ఇబ్బంది పడకుండా పరీక్ష రాయడానికి అవసరమయ్యే ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులను సత్య సాయి బాబా సేవ స్ఫూర్తితో ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ షామీర్, ఉపాధ్యాయులు మాణిక్యం ఇషాక్, నాగరాజు, సభ్యులు షాకీర్, మహమ్మద్ అలీ, షేకింగ్,సాదిక్, హన్ను తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ ఔషధాలు వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ వైద్యశాల నందు శుక్రవారం ప్రధానమంత్రి జనరిక్ ఔషధాల గురించి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ పై రోజాబేగం పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ధరలోని ఔషధాలు దొరుకుతాయని జనరిక్ మందులు వాడటం వలన ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని అలాగే దీర్ఘకాలిక వ్యాధులు అయినటువంటి చక్కెర వ్యాధి గుండె సంబంధిత వ్యాధులు ఇతర వ్యాధులకు తక్కువ ధరకే మందులు దొరుకుతాయి అని వాటి వలన ఆరోగ్యము దెబ్బతినకుండా వ్యాధులు నయం కావడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి మున్సిపాలిటీలోనూ నగర పంచాయతీలలోనూ ఈ జనరిక్ మందుల దుకాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని వినియోగించుకోవాలని వాటి మీద అవగాహన పెంచుకోవాలని ఆశా వర్కర్లకు, నర్సులకు, ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి,హాస్పిటల్ సూపర్నెంట్ మోహన్ నాయక్, డి సి హెచ్ ఎస్ తిప్పేంద్ర నాయక్, వైద్యాధికారి నాగరాజు నాయక్, ఎమ్మార్వో శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: అర్బన్ కాలనీ నందు గల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో శుక్రవారం సీడీపీఓ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా షిర్డీ సాయి గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శిల్ప అనుపాటి, పెనుకొండ తాసిల్దార్ శ్రీధర్, , ఎంపీడీఓ నరేష్ క్రిష్టా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళా తన కుటుంబ నిర్వహణలో అది పరాశక్తి అని తన యొక్క శక్తిని సక్రమంగా వినియోగించుకున్నటైతే మహిళలు సాధించ లేనిది ఏమి లేదని, తను ఒక అమ్మగా, కూతురిగా అత్తగా, కోడలిగా బాధ్యతలు గుర్తెరిగి తన యొక్క స్థానాన్ని సక్రమంగా భర్తీ చేయగలిగితే ప్రతి కుటుంబం ఒక నందనవనమే అవుతుంది అని తద్వారా ప్రశాంతం అయిన సమాజం నిర్మించబడుతుందని తెలిపారు. అంగన్వాడీ లకు ఎలాంటి సమస్య వున్నా తాను ఒక అక్కగా, చెల్లిగా ముందు వుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సుజాత,అనురాధ, పుష్ప, ఎర్రమ్మ, పెనుకొండ మరియు రొద్దం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువతులకు జాబ్ మేళా

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న నిరుద్యోగ యువతీ యువకులు కొరకు ప్రభుత్య డిగ్రీ కాలేజ్ , మడకశిర రోడ్డు, పెనుకొండ యందు 11-03-2025వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కేశవ రావు,మరియు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరి కృష్ణ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలియజేసారు. 11-03-2025వ తేదీన 4కంపెనీల కొరకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి పదవ తరగతి,ఇంటర్మీడియట్, డిప్లమో, డిగ్రీ, పూర్తి చేసి 18 నుంచి 33 సంవత్సరలు లోపు ఉన్న వారు అర్హులు అని తెలియజేశారు. వీరికి నెలకు 13,000- 18,000 రూపాయలు జీతం ఉంటుందని. ఉద్యోగులకు ఎంపిక అయిన వారు పా లసముద్రం , పెనుకొండ, హిందూపూర్లో ఉద్యోగం చేయవలసి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు , ఆధార్ కార్డ్, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 10 గంటలకి కళాశాల దగ్గరకు వచ్చి ఉద్యోగ మేళా కి హాజరై ఉపాధి పొందగలరని కళాశాల ప్రిన్సిపల్ కేశవ రావు మరియు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరి కృష్ణ తెలియజేసారు. ఇంటర్వ్యూ కి హాజరయ్యే వారు మరిన్ని ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కే . శివప్రసాద్ ను ఈ నెంబర్ 9676706976 లో సంప్రదించాలన్నారు.

విద్యతోనే మహిళల అభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యతోనే మహిళల అభివృద్ధి జరుగుతుందని, ప్రతి మహిళ తమ తమ హక్కులను కాపాడుకుంటే సుఖవంతమైన జీవితం లభిస్తుందని న్యాయవాది, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, లీగల్ సెల్ నేషనల్ వైస్ అధ్యక్షులు, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో లీగల్ సెల్ లీగల్ అడ్వైజర్, పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ మెంబర్, ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ కార్యదర్శి సుమలత తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 8వ తేదీన నిర్వహించబడే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారు పలు విషయాలను తెలిపారు. తొలుత ధర్మవరం చేనేత రంగం మహిళలకు, పట్టణ మహిళలకు, ఉద్యోగ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేశారు.

ఘనంగా జన ఔషధ దివాస్

విశాలాంధ్ర - అనంతపురం క్రైం: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జన ఔషధీ కార్యక్రమం అనంతపురంలో ఘనంగా రెండో రోడ్లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రం ద్వారా దేశంలోనూ, రాష్ట్రాల్లో ఉండేటువంటి పేదలకు , ప్రజలందరికీ తక్కువ ధరలో మందులు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే బ్రాండెడ్ కంపెనీ తయారుచేసి మందులను ప్రజలకు జన ఔషధ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని అన్నారు. వీటిని మరింతం విస్తృత చేయాలని ఎంపీ తెలియజేశారు. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొంతమంది తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జన ఔషధ దివాస్ సందర్భంగా ఎంపీ కేక్ ని కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఎం.అండ్ హెచ్.ఓ శ్రీదేవి, రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

12న పశువుల సంత వేలంపాట

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో ప్రతి వారం జరిగే పశువుల సంత కు ఈ నెల 12 వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పశువుల సంతకు సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ఈవోఆర్డి నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నామని పశువుల సంతకు 6 లక్షలు, కూరగాయల సంతకు లక్ష, దినసరి బస్టాండు కు యాభై వేల రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని అలాగే పంచాయతీ షరతులకు లోబడి వేలంపాట నిర్వహిస్తున్నామని అలాగే గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు లేని వ్యక్తులు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

ప్రారంభమైన ప్రీమియం లీగ్ టోర్నమెంట్

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఆవరణంలో మూడు రోజులపాటు జరిగే అగళి ప్రీమియం లీగ్ టోర్నమెంట్ను శుక్రవారం జడ్పిటిసి ఉమేష్ ప్రారంభించారు. జెడ్పిటిసి టాస్ వేసి ప్రారంభించగా ఐదు జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నాయి. బజరంగీ వారియర్స్ జట్టుపై రామపురం జట్టు పోటీపడి రామపురం జట్టు గెలుపొందింది. రెండవ జట్టుగా ఆగలి క్రికెట్ క్లబ్ జట్టుపై ముక్కడంపల్లి చేజర్స్ జట్టు పోటీ పడగా పగిలి క్రికెట్ జట్టు గెలుపొందింది. రావుడి రాయల్స్ జట్టుపై ఎచ్ డి హళ్లి రైజింగ్ స్టార్స్ జట్టు పోటీపడి రావుడి రాయల్స్ జట్టు విజయం సాధించింది. కోడిపల్లి గ్రీన్ భారత్ జట్టుపై మదూడి సూపర్ సిక్స్ జట్టు పోటీపడి కోడిపల్లి గ్రీన్ భారత్ జట్టు విజయం సాధించింది. చివరగా అగళి క్రికెట్ క్లబ్ జట్టు పై రావుడి రాయల్స్ జట్టు పోటీపడి సేమి ఫైనల్ కి రావుడి రాయల్స్ చేరుకొంది. ఇందులో భాగంగా రెండవ రోజు శనివారం ఐదు బ్యాచ్ లు తడపడనున్నాయి. శనివారం సెమీ ఫైనల్ కు చేరుకొన్న జట్లు ఆదివారం ఫైనల్ మ్యాచ్లో గెలపొందిన జట్లకు మొదటి, ద్వితీయ, తృతీయ,బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోటిపల్లి రమేష్, స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, బిజెపి నాయకులు దొడ్డ రంగేగౌడ్, కార్య నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో జీవించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ పరిధిలోని అన్ని గ్రామాలలో గల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో, చట్టపరంగా జీవించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని కణంపల్లి, గోట్లూరు గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. అనంతరం రూరల్ ఎస్సై మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని, ఫ్యాక్షన్ జోలికి పోరాదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుపుతూ ఇటీవల జరిగిన ప్రమాదాలు గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు.కుటుంబ సమస్యగాని, గ్రామ సమస్య గాని శాంతియుతంగా చర్చించినప్పుడే పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.